

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 175 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శుక్రవారం 27- 9 - 2024 వెల - 2

Digital Edition



L.K.R COLLEGE OF NURSING
(Affiliated to Dr. N.T.R U.H.S Vijayawada)
Near J.V.R.R. ITI, V.C. Colony, Nandyal - 518502
అడ్మిషన్లు జరుగుచున్నవి
4 సం॥ల B.Sc., నర్సింగ్ కోర్స్
85200 10739, 85200 23866
జె.లక్ష్మీకాంత రెడ్డి, ఛైర్మన్


# జగన్?కు షాక్..

**జనసేనలో చేరిన మాజీ మంత్రి, ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు!**



ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి, సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య జనసేన గూటికి చేరారు. వారికి పవన్ కళ్యాణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ నేత అవనపు విక్రమ్ దంపతులు సైతం పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య ఈ రోజు జనసేనలో చేరారు. వారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రోశయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజానీకానికి ఒక దశా దిశ పవన్ కళ్యాణ్ మాత్రమేనన్నారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. ఐదేళ్లలో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారన్నారు. జనసేన పార్టీ తనకు ఎలాంటి కమిట్మెంట్ ఇవ్వలేదన్నారు. పార్టీ ఎలాంటి బాధ్యతలు ఇచ్చినా పని చేస్తానన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత హిందువులు అందరిపై ఉందన్నారు.

**త్వరలో గుంటూరు నుంచి చేరికలు**


త్వరలో గుంటూరు నియోజకవర్గం నుంచి పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే ధూళిపాళ్లతో కలిసి పని చేస్తానన్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్నారు.

# మూడు సూపర్ కంప్యూటర్లను ఆవిష్కరించిన ప్రధాని..

శాస్త్రీయ పరిశోధనలకై రూ.130 కోట్ల వ్యయంతో ఢిల్లీ, పూణె, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను ఢిల్లీలో వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం తయారుచేసిన హై-ఫెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు.

భారత్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని మోదీ గురువారం ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనలకై రూ.130 కోట్ల వ్యయంతో ఢిల్లీ, పూణె, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను ఢిల్లీలో వర్చువల్‌గా ప్రారంభించారు. అలాగే వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో తయారుచేసిన హై-ఫెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగం ఏదీ లేదని పేర్కొన్నారు. మన వాటా బిట్స్, బైట్స్‌లో కాకుండా టెరా బైట్లు, పెటా బెట్లలో ఉండాలన్నారు. భారత్‌లో సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌తో నిర్మించడంతో పాటు అంతర్జాతీయంగా



సరఫరా గోలుసులో కీలకంగా ఉందని వెల్లడించారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు,అభివృద్ధికే పరిమితం కాకూడని.. దేశంలో ఉన్న ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చాలని పేర్కొన్నారు.



## నందికొట్కూరు మండలంలో


# 13 ఏళ్ళుగా మండలాన్ని వదలని వి ఆర్ ఓ..!!

- పట్టించుకోని జిల్లా అధికారులు 2లో
- బదిలీలకు ముందే కలెక్టర్, డి ఆర్ ఓ లకు
- పిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- కొందరు విఆర్వోలకు మాత్రమే బదిలీల
- ఆవేదన వ్యక్తం చేస్తున్న కొందరు విఆర్వోలు


**నందికొట్కూరు, అక్టోబర్ 26,(రిపబ్లిక్ న్యూస్) :** నందికొట్కూరు మండలంలో 13 సంవత్సరాలు గా ఒకే మండలంలో ఒక విఆర్వో ఫేవికాల్ వీరునిగా అక్కడే ఉన్నారు. ఆ మండల తహశీల్దార్ కార్యాలయం లో ఏ పని జరగాలన్నా, ఏ బదిలీ జరగాలన్నా, అసలు ఏ ఫైలు కదలాలన్న అతనికి తెలియకుండా ఏమి జరగదని కార్యాలయ సిబ్బందే చెబుతుంటారు. ఆయన ఏ ప్రభుత్వం వచ్చిన ఆ సంబంధిత ఎమ్మెల్యే, నాయకుల వద్దకు వెళ్ళడం పనులు చేయిస్తుండటం విశేషం..

# సీఎంను కలిసిన చైర్మన్‌లు

**జిల్లాలో కొత్తగా కార్పొరేషన్ చైర్మన్లు**
**అయిన దామచర్ల సత్య, నూకసాని**
**బాలాజీ, లంకా దినకర్**
**వీరిలో సత్య, బాలాజీలు టీడీపీ**
**తరపున, దినకర్ బీజేపీ తరపున**
**చంద్రబాబుకు బొకే ఇచ్చి**
**కృతజ్ఞతలు తెలుపుతున్న సత్య,**
**బాలాజీ, దినకర్**
**ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని**
**చంద్రబాబు సూచన**



**( ఒంగోలు సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):)** జిల్లాలో కొత్తగా కార్పొరేషన్ చైర్మన్లు అయిన దామచర్ల సత్య, నూక సాని బాలాజీ, లంకా దినకర్ బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డును కలిశారు. వీరిలో సత్య, బాలాజీలు టీడీపీ తరపున, దినకర్ బీజేపీ తరపున చైర్మన్లుగా ఎంపికైన విషయం తెలిసిందే. బుధవారం ఉండవ ల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయన కొత్తగా నియమితు లైన 20మంది చైర్మన్లతో భేటీ అయ్యారు. ఆ తర్వాత జిల్లాకు చెందిన ముగ్గురు చైర్మన్లు చంద్రబాబును కలసి పుష్పగు చ్ఛాలు అందించారు. ఆ సందర్భంగా బాబు మాట్లాడుతూ నిజాయితీగా, సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి కూటమి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించారు.




**ఒంగోలులో చించివేసిన బాలినేని ఫ్లెక్సీ**
**ఒంగోలులో బాలినేని బొమ్మల చించివేత**
**లాయర్‌పేటలో జనసేన నాయకుల నిరసన**
**నేడు జనసేనలోకి బాలినేని**
**ఆయన్ను చేర్చుకోవద్దంటూ టీడీపీ శ్రేణుల నిరసన ప్రదర్శన**

**ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 26(రిపబ్లిక్ న్యూస్) :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధమైన వేళ ఒంగోలులో ఫ్లెక్సీల రగడ మరోసారి రాజుకుంది. తొలుత బాలినేని పార్టీ మార్పుపై ఎమ్మెల్యే జనార్ధన్ ధ్వజమెత్తడం, అంతకుముందు మాజీమంత్రి అనుచరులు వేసిన ఫ్లెక్సీని టీడీపీ శ్రేణులు తీసివేసే ప్రయత్నం చేయడం తెలిసిందే. ఆ రెండు విషయాలపై బాలినేని కూడా స్పందించారు. ఈనేపథ్యంలో గురువారం బాలినేని జనసేనలో చేరేందుకు సిద్ధమయ్యారు. అయితే బుధవారం రాత్రి బాలినేని అనుయాయులు వేసిన ఫ్లెక్సీలను మరోమారు గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. అదేసమయంలో బాలినేనిని జనసేనలో చేర్చుకోవద్దంటూ తెలుగు యువత శ్రేణులు నగరంలో నిరసన కార్యక్రమం నిర్వహించాయి. తిరిగి బుధవారం రాత్రి ఎన్నికల ముందు టీడీపీలో చేరిన సూర్యప్రకాషరెడ్డి.. బాలినేని మంత్రిగా అవినీతికి పాల్పడినందున పార్టీలోకి చేర్చుకోవద్దంటూ జనసేన అధినేత పవన్‌కు బహిరంగంగా సూచించారు. స్థానికంగా జరిగే అంశాలను పట్టించుకోకుండా గురువారం సాయం త్రమే పవన్ వద్ద పార్టీలో చేరాలని మాజీ మంత్రికి సమాచారం వచ్చింది. నగరం లో వ్యాపారవేత్త అయిన కంది రవిశంకర్, అతని సమీప బంధువు గుంటూరు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే రోశయ్య కూడా గురువారం జనసేనలో చేరనున్నారు.

# వరద సాయంపై... హర్షాతిరేకాలు

**ముంపు బాధితులకు**
**భారీగా ఆర్థిక సాయం**
**దెబ్బతిన్న 4657**
**గృహాలకు రూ.10వేల**
**చొప్పున సొమ్ములు జమ**
**జిల్లాలోని 18 మండలాల**
**పరిధిలో బాధితులకు**
**ఊరట**
**పంట నష్టపోయిన**
**24879మంది**
**రైతులకూ..**
**సీఎం చంద్రబాబు,**
**డిప్యూటీ సీఎం**
**పవన్‌కళ్యాణ్‌లకు**
**బాధితుల కృతజ్ఞతలు**



**గొల్లప్రోలు/పిఠాపురం/కలెక్టరేట్(కాకినాడ), సెప్టెంబరు 26 (రిపబ్లిక్ న్యూస్):** ఎన్నడూ లేని విధంగా వరద ముంపు తగ్గిన రెండు వారాల వ్యవధిలోని ఆర్థిక సహాయం, నష్టపరిహారం అందడంతో వరద బాధితుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇచ్చిన మాట ప్రకారం బ్యాంకుల్లో డబ్బులు పడుతుండడంతో మహిళలు వా టిని డ్రా చేసుకునేందుకు బ్యాంకుల కస్టమర్ సర్వీసు పాయింట్లు వద్దకు చేరుతున్నారు. తమ జీవితంలో ఎన్నో వరదలు చూశామని, ఎప్పుడూ నగదు సాయం అందలేదని మహిళలు చెబుతున్నారు.

**వేలమంది బాధితులు** 2లో

జిల్లాలో ఏలేరు, పంపా, తాండవ జలాల వరద ప్రభావంతో పెద్దఎత్తున గృహాలు దెబ్బతిన్నాయి. ఏలే రు, సుద్దగడ్డ వరదల కారణంగా పిఠాపురం నియోజకవర్గంలో అపారనష్టంజరిగింది. వారంరోజులకుపైగా ముంపు కొనసాగడంతో రైతులు పంటలు పూర్తిగా నష్టపోయారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూ టమి ప్రభుత్వం ఉదారంగా స్పందించింది. పరిహారాన్ని భారీగా పెంచారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ స్వయంగా వరదల పరిస్థితిని పరిశీలించి వరదనీటిలో, బురదమయంగా మారిన రహదారుల్లో తిరిగి బాధితుల కు అండగా ఉంటామని ప్రకటించారు.

# తొందరెందుకూ నారాయణా.



**మరమ్మత్తులు చేస్తున్న భవనంలో విద్యాబోధన.**
**భవనం పూర్తి కాకుండానే విద్యా సంవత్సరం ప్రారంభం.**
**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నారాయణ విద్యాసంస్థలు**
**తనిఖీలు మరిచిన విద్యాశాఖ.**

**నంద్యాల ప్రతినిధి, 26 సెప్టెంబర్, రిపబ్లిక్ న్యూస్ :** అధికార పార్టీ అండదండ ఉంటే చాలు ఏమి చేసిన అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తారని మరోసారి జిల్లాలో నిరూపితమయ్యింది. రాష్ట్రంలో ఇప్పటికే ఇరుకు గదులలో విద్యార్థులను కుక్కుతూ లక్షల రూపాయల అక్రమ ఫీజులను వసూలు చేస్తూ ర్యాంకుల వేటలో నిబంధనలను తుంగలో తొక్కుతారని నారాయణ విద్యాసంస్థలకు అపవాదు ఉంది. దీనికి ఉదాహరణగా పట్టణంలో సాయిబాబానగర్‌లో నిర్మాణంలో ఉన్న భవనంను నారాయణ విద్యాసంస్థలు లీజుకు తీసుకున్నాయి.

2లో

# నందికొట్కూరు మండలంలో
## 13 ఏళ్ళుగా మండలాన్ని వదలని వి ఆర్ ఓ..!!

ఈ మండలంలో ఒకే చోట మండలం మారకుండా పని చేస్తున్న విఆర్వో పై గతంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, కొందరు ప్రజా, విద్యార్థి సంఘాల నేతలు ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని బదిలీలకు ముందే ఈ విఆర్వో లపై డి ఆర్వోకు పిర్యాదు చేసారు. అయితే ఎలాంటి స్పందన లేదని ఆ సంఘాల నేతలు గుర్రుగా ఉన్నారు. ప్రతి అధికారికి 5ఏళ్ళకు ఒకసారి బదిలీ అనేది సర్వసాధారణం. అయితే నందికొట్కూరు మండల తహశీల్దార్ కార్యాలయం విషయానికి వస్తే అసలు ఆ కార్యాలయంలో ఒక విఆర్వో 13 ఏళ్లుగా పని చేస్తున్నారు. మరొక విఆర్వో 12ఏళ్ళుగా పని చేస్తున్నారు. మరి కొంత మంది విఆర్వో లు 7 సంవత్సరాలు గా పని చేస్తున్నారు. 5 ఏళ్ళకు పైగా పనిచేసిన ప్రతి అధికారి తప్పనిసరిగా బదిలీ చేయాలని గత నెలలో వచ్చిన బదిలీ ఆర్డర్ లో ఉంది. అయినప్పటికీ 13 ఏళ్ళుగా ఒకే మండలం, సొంత మండలంలో పని చేస్తున్న జిల్లా ఉన్నతాధికారులు వారిని బదిలీ చేయలేకపోతున్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి 13 ఏళ్ళుగా పని చేస్తున్న వి ఆర్వో, 5 సంవత్సరాలకు పైబడి పని చేస్తున్న వి ఆర్వోలను మండలంలో నుండి ఇతర మండలానికి బదిలీ చేసేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రజా, విద్యార్థి సంఘాలు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరుతున్నారు..

## వరద సాయంపై... హర్షాతిరేకాలు

అన్నమాట ప్రకారం ప్రభుత్వం ప్రకటించిన ప్రతి ఇంటికి రూ.10వేల వం తున పరిహారం బ్యాంకు ఖాతాలకు బు ధవారం జమయ్యాయి. జిల్లాలో 4657మం ది బ్యాంకు ఖాతాల్లో రూ.10వేల చొప్పున జమ చేసింది. జిల్లాలో 18 మండలాల పరిధిలో 62 గ్రామా ల్లో దెబ్బతిన్న గృహాల యజమానులకు ఈ సొమ్ము జమ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో వరదలవల్ల నష్టపోయిన గృహాలకు తూతూమంత్రంగా పరిహారం ఇచ్చి చేతులు దులుపుకునేది. దీనివల్ల అప్పట్లో వరద బాధితులు తీవ్రంగా నష్టపోయారు. కూటమి ప్రభుత్వంలో గృహాలు దెబ్బతిన్న బాధితులకు పరిహారం ఇవ్వడంలో ఉదారత చూపిందని బాధితులు అంటున్నారు.

**రైతుల ఖాతాల్లోకి కూడా..**

వరదలవల్ల పంటలు నష్టపోయిన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బుధవారం రాత్రి నుంచి సొమ్ములు పడడం ప్రారంభమైంది. జిల్లాలో 19 మండలాల పరిధిలో 34812 ఎకరాల్లో పంటలకు తీవ్రంగా నష్టం జరిగింది. దీనివల్ల 24879మంది రైతులు నష్టపోయారు. గతంలో ఎప్పుడూ ఇంత త్వరగా పరిహారం అందలేదని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముంపునకు గురైన గృహాలకు గత అయిదేళ్లలో ఒక్కసారీ పరిహారం ఇవ్వలేదని మహిళలు తెలిపారు.

**పవన్ ఫ్లెక్సీకి పాలాభిషేకం**

ముంపునకు గురైన గృహాలకు పరిహారంగా రూ.10వేల వంతున నగదు జమకావడంతో గొల్లప్రోలు అరుంధతీయపేట వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఫ్లె క్సీకి పాలాభిషేకం నిర్వహించారు. తమకు సాయం అందించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిరువూరు ఎమ్మెల్యే పనితీరుపై అధిష్టానం ఆరా



తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పనితీరుపై అధిష్టానం ఆరా తీసింది. ఇటీవల చిట్యాల సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావుపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన భార్య కవిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యే పనితీరు, వ్యవహార శైలిపై నియోజకవర్గంలో విచారణ చేపట్టింది. టీడీపీ కాల్ సెంటర్ నుంచి కొలికపూడి శ్రీనివాసరావు పనితీరుపై నియోజకవర్గ ప్రజలకు ఫోన్ కాల్స్ వెళ్లాయి. ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అందరినీ కలుపుకొని వెళు తున్నారా లేదా అంటూ ప్రశ్నలు అడుగుతూ కాల్స్ వెళ్లాయి. చిట్యాల సర్పంచ్‌పై వ్యాఖ్యలను సమర్థిస్తారా అంటూ ప్రజల అభిప్రాయాన్ని సేకరించింది. తిరువూరు, ఎ.కొండూరు, విస్సన్నపేట, గుసల గూడెం మండలాలకు చెందిన ముఖ్య నాయకులకు ఫోన్లు చేసి ఎమ్మెల్యే పనితీరును తెలుసుకున్నారు.

నాయకులు, ప్రజల అభిప్రాయాలను అధిష్టానానికి టీడీపీ నేతలు వివరించనున్నారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే తీరుపై కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పార్టీ ప్రజల అభిప్రాయాలను సేకరించినట్లు తెలుస్తోంది.

**వివాదం ఏమిటి..?**

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తనను అకారణంగా దుర్భాషలాడటమే కాకుండా, తనపైకి 20 మంది మనుషుల్ని దాడికి పంపారని, ఈ విషయం తెలుసుకున్న తన భార్య కవిత నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం చిట్యాల సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. తిరువూరులో జరిగిన తాపీమేస్త్రుల సమావేశంలో ఎమ్మెల్యే సర్పంచ్ శ్రీనివాసరావు పేరు ప్రస్తావిస్తూ.. అనుచితంగా మాట్లాడారని, అంతేకాకుండా తనపై దాడికి యత్నించారని సర్పంచ్ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలియడంతో తన భార్య ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని, ఆమెను మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రిలో చేర్పించినట్లు సర్పంచ్ తెలిపారు. చిట్యాల సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు భార్య కవిత తిరువూరు మండలం కోకిలంపాడు గ్రామంలో సచివాలయ వీఆర్వోగా పనిచేస్తోంది.

## బాలీవుడ్‌లో 'దేవర' పరిస్థితి ఏంటి..

మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'దేవర' మూవీ రిలీజ్‌పై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అటు ఆంధ్రా ఇటు తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లో 'దేవర' మాస్ టికెట్ బుకింగ్స్ మేకర్స్‌కి సంతోషాన్ని కలిగిస్తున్నాయి. కానీ.. హిందీ బెల్ట్‌లో ఈ హడావుడి అంతంతా మాత్రంగానే ఉండటం నిర్మాతలని కాస్త కలవర పెడుతోంది. వాస్తవానికి సౌత్ స్టార్ డైరెక్టర్స్‌కి అక్కడ మార్కెట్ అంతంత మాత్రమే. సౌత్‌లో బ్లాక్ బస్టర్స్‌గా నిలిచిన అనేక సినిమాలు అక్కడ ఆలస్యంగా హిట్ బాటనెక్కాయి. అయితే 'దేవర'లో బాలీవుడ్ స్టార్స్ ఉన్నారు కాబట్టి హిందీ ఆడియెన్స్ ఈ సినిమాకు ఎలా రెస్పాండ్ అవుతారనేదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

వాస్తవానికి రాజమౌళి కి మినహా బాలీవుడ్‌లో ఏ స్టార్ డైరెక్టర్‌కి బ్రాండ్ ఇమేజ్ లేదు. 'కాంతార, కెజియఫ్' వంటి సినిమాలు సైతం నెమ్మదిగా హిట్ టాక్ సొంతం చేసుకున్నాయి. అయితే బాహుబలి తర్వాత ప్రభాస్‌కి కల్ట్ ఫాలోయింగ్ ఏర్పడటంతో 'కల్కి ' సినిమా వరకు ప్రభాస్‌ని హిందీ ఆడియెన్స్ ఆరాధిస్తూ వస్తున్నారు. కానీ.. ప్రతి హీరోకి ఆ కల్ట్ స్టేటస్ సాధించడం సులువు కాదు. అల్లు అర్జున్ పుష్ప సినిమా కూడా మొదట్లో మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుని.. రెండో వారంలోనే కల్ట్ ఫాలోయింగ్ సంపాదించింది. దీంతో 'పుష్ప 2'పై హిందీలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

'దేవర' విషయానికొస్తే జూనియర్ ఎన్టీయార్ తన భాషాభినయంతో కొంతమేరకు హిందీ ఆడియెన్స్‌కి దగ్గరైనా, కల్ట్ బేస్ మాత్రం లేదు. కాస్త పాజిటివ్ టాక్ వస్తే చాలు హిందీ ఆడియెన్స్ సినిమాలని చూసేందుకు వెనుకాడరు. సైఫ్ అలీ ఖాన్, జాన్వీ కపూర్‌ల స్టార్‌డమ్ ఆడియెన్స్‌ని అట్రాక్ట్ చేయడానికి తోడ్పడే అవకాశం అయితే ఉంది. మరో వైపు 'స్త్రీ 2' సినిమా కూడా స్లో కావడంతో పాటు బాలీవుడ్‌లో అక్టోబర్ 11న రిలీజ్ అయ్యే ఆలియా జిగ్రా మూవీ మినహా పోటీలో ఏ మూవీ లేకపోవడం కలిసొచ్చే అంశం. చూడాలి మరి.. 'దేవర' బాలీవుడ్‌లో ఎలా పెర్ఫార్మ్ చేస్తాడో..









## తొందరెందుకూ నారాయణా.

కానీ ఈ భవన నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు కూడా నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం ఓపిక పట్టలేకపోయింది. తొందరగా విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందున్న ఆదుర్దాలో విద్యార్థుల ప్రాణాలను గాలికి వదిలేసింది. ఈ భవనంలో నర్సరీ నుండి 8వ తరగతి వరకు నారాణ విద్యాసంస్థలు తరగతులను నిర్వహిస్తున్నాయి.. దాదాపుగా 1500 మంది విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారు. కానీ ఇప్పటి వరకు భవన నిర్మాణ పనులు కొనసాగుతునే ఉన్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యి ఇప్పటికే సుమారు 4 నెలలు కావస్తున్న ఇంకా నిర్మాణ పనులు పూర్తి కాలేదు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తనిఖీలు చేసి అనుమతులు ఇవ్వాల్సిన అధికారులు ఎలా తనిఖీలు చేసి అనుమతులు ఇచ్చారో ఆ దేవుడికే ఎరుక. కనీసం విద్యా సంవత్సరం ప్రారంభం అయిన తర్వాత కూడా కనీసం విద్యాశాఖ అధికారులు తనిఖీలు మరిచారు. ఈ నిర్మాణ పనులు జరిగేటప్పుడు విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరిగిన ఎవరు బాధ్యత వహిస్తారు. ప్రముఖ విద్యాసంస్థ సంకల్ప్ పాఠశాల రేకుల షెడ్ కూలిపోయి విద్యార్థులు తీవ్రంగా గాయపడిన ఇప్పటికి అధికారులు కళ్ళు తెరిచి ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా కనీసం తనిఖీలు చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నదని విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి.

# జగన్‌పై సంచలన ఆరోపణలు చేసిన బాలినేని..



**అమరావతి, సెప్టెంబర్ 26(రిపబ్లిక్ న్యూస్):** వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి.. వైఎస్ జగన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. జగన్ తీసుకునే ఏకపక్ష నిర్ణయాలవల్లే వైసీపీని వీడానని బాలినేని తెలిపారు. అంతేకాదు.. తనలాంటి సీనియర్లను జగన్ అస్సలు పట్టించుకునేవారని ఆరోపించారు. తనకు పదవులు ముఖ్యం కాదని.. విలువ, గౌరవం ముఖ్యం అన్నారు. గురువారం నాడు జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు బాలినేని శ్రీనివాస రెడ్డి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బాలినేని.. జనసేనలో చేరేందుకు తనకు అవకాశం కల్పించినందుకు పవన్ కల్యాణ్‌కు ధన్యావాదాలు చెప్పారు.

**బాలినేని కామెంట్స్ యధావిధిగా..**

'నేడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరాను. నేను వైసీపీలో ఉన్నా కూడా పవన్ నా గురించి మంచిగా చెప్పేవారు. నా మీద ఆయనకు ఉన్న నమ్మకానికి ధన్యవాదాలు. నా చేరిక ద్వారా కూటమిలో విభేదాలు వస్తాయని జరిగే ప్రచారంలో వాస్తవం లేదు. మా అధినేత ఏది చెబితే అదే చేస్తాను. కూటమిలోని ఇతర పార్టీల నేతలను కలుపుకుని వెళతాను. కొన్ని అసత్య ప్రచారాలు, చిన్న వివాదాలు సర్దుకుంటాయి. ప్రకాశం జిల్లాలో జనసేనను ప్రజల్లోకి తీసుకెళతాం. టీడీపీ, బీజేపీ పక్ష నేతలతో కలిసి కార్యక్రమాలు చేస్తాం. నన్ను చేర్చుకున్నందుకు తప్పకుండా పార్టీ అభివృద్ధి కోసమే పనిచేస్తాను. నా మీద కొంతమంది విమర్శలు చేస్తున్నారు. అవన్నీ త్వరలో సర్దుకుంటాయి. అందరితో కలిసి పనిచేస్తాం.' అని బాలినేని చెప్పుకొచ్చారు.

ఇదే సమయంలో వైఎస్ జగన్ తీరుపైనా బాలినేని శ్రీనివాస రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. 'జగన్మోహన్ రెడ్డికి మాలాంటి సీనియర్ నేతలంటే అసలు లెక్క లేదు. నేను వైయస్సార్‌కు వీరాభిమానిని. ఆయన అడుగుజాడల్లో పని చేశాను. జగన్మోహన్ రెడ్డి ఏక పక్ష నిర్ణయాలు మా మనసుకు కష్టం కలిగించాయి. నాకు పదవులు ముఖ్యం కాదు. విలువ, గౌరవం ముఖ్యం. నన్ను నమ్ముకున్న వాళ్ల కోసం నేను పని చేస్తా. రెండోసారి మంత్రి వర్గ విస్తరణలో అందరినీ మారుస్తాం అన్నారు. మాలాంటి కొంతమందిని మార్చి మమ్మల్ని అవమానించారు. వాళ్లు అంత గొప్పగా ఏం చేశారో.. మేమేం చేయలేదో జగన్‌కే తెలియాలి. ఆ తరువాత కూడా జగన్మోహన్ రెడ్డి చర్యలు చాలా సందర్భాలలో నన్ను బాధించాయి. అవన్నీ గతం.. ఇప్పుడు మా అధినేత పవన్ కల్యాణ్. నా పార్టీ జనసేన. నాకు జనసేనలో అవకాశం ఇచ్చిన పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తా.' అని బాలినేని చెప్పుకొచ్చారు.

**సామినేని ఉదయభాను కామెంట్స్..**

బాలినేని శ్రీనివాస్ రెడ్డితో పాటు.. మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సైతం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సామినేని.. పార్టీకి, ప్రజలకు సేవలు అందించడంలో ముందుంటానని చెప్పారు. కూటమి పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతానని చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండా తాను జనసేనలో చేరానని సామినేని తెలిపారు. తనకు రాజకీయాలు కొత్తేమీ కాదని.. అందరితో కలిసి వెళతానని చెప్పారు.

లడ్డూ విషయంలో సిట్ దర్యాప్తు జరుగుతోందని.. త్వరలోనే వాస్తవాలు బయటకొస్తాయని చెప్పారు.

# కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉంది

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్



**ఉండ్రాజవరం, సెప్టెంబరు 26 రిపబ్లిక్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మండలంలోని సత్యవాడలో బుధవారం కూటమి ప్రభుత్వ పాలన 100 రోజులు పూర్తయిన సందర్భంగా జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హామీల్లో పింఛన్ల పెంపు కార్యక్రమం వెంటనే చేపట్టినట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో పింఛన్లు దఫదఫాలుగా పెంచిందని, కూటమి ప్రభుత్వం వెంటనే పెంచి పేదలను ఆదుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా మహిళలకు సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. వందరోజుల పాలన పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు వేగంగా జరుగుతాయని మంత్రి వివరించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని మరలా ప్రగతిపథంలోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆయనకు అండగా ఉండాలని కోరారు. ఇదిమంచి ప్రభుత్వం పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక హైస్కూలును సందర్శించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంత కార్యక్రమం మంత్రి దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే శేషారావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, టీడీపీ, జనసేన, బీజేపీనాయకులు,కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పౌష్టికాహార పంపిణీతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం**

**గోపాలపురం :** పౌష్టికాహార పంపిణీతోనే ఆరోగ్యకర మైన సమాజ నిర్మా ణం జరుగుతుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జగన్నా ధపురంలో ఎరువుల గోదాము ప్రారంభించి ఎరువులు విక్రయించారు. అంనతరం సంజీవపురం, రేగులకుంట, నందిగూడెం, బుచ్చయ్యపేట, గుడ్డిగూడెం, కొవ్వూరుపాడు, రామపాలెం, హుకు ంపేట, గంగోలు, గోపవరం, రాజంపాలెం, దొండపూడి గ్రామాల్లో పలు అభి వృద్ధి పనులకు ఆయన బుధవారం భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సారవంతమైన నేల, సమృద్ధికరమైన నీరు ఎక్కడ ఉంటుందో రైతు అక్కడ వ్యవసాయం సాగిస్తాడని అన్నారు. భూమిని నమ్ముకుని తాను రేయింబవళ్ళు కష్టపడుతూ సమాజానికి పట్టెడు అన్నంపెట్టే రైతన్నకు టీడీపీ ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని సమపాలనలో నడిపిస్తూ నియోజకవర్గంలో రైతాంగానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. మార్కెట్‌లో దొరికే యూరియాను రైతుకు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశంతో యూరియా బస్తా 2001కుగానూ రూ.1710 ప్రభుత్వం సబ్సిడీరూపంలో భరించి రూ.290కే రైతుకు యూరియా అందిస్తామన్నారు. ప్రభుత్వం ఉంచితంగా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఆరోగ్య కరమైన సమాజాన్ని రూపొందిం చవచ్చని ముఖ్యంగా మాతా శిశు మరణాలు పూర్తిగా తగ్గించటం రక్తహీనతలేని సమాజాన్ని రూపొందించుకోవడం కోసం అంగన్వాడీ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రొంగల సత్య నారాయణ, కార్యదర్శి వడ్లమూడి రమేష్, మండల బీసీసెల్ అధ్యక్షుడు వేముల నాగరాజు, విష్ణుకుమార్‌రాజు, నియోజకవర్గ మహిళా అధ్య క్షురాలు కాకర్ల రామతులసి, హెూతా రాజాబాబు, ముత్యాల రాయుడు, ఎంపీడీఓ ఆర్.శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

**హామీల అమలుకు కృషి చేస్తున్న ప్రభుత్వం**

**చాగల్లు :** ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పక అమలు చేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. దారవరంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమంను ప్రారంభించారు. గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నా రు. డ్వాక్రా మహిళలు స్వయంసహాయ బృందాల వారికి కొత్తగా మం జూరైన రుణాలకు సంబందించి రూ.50లక్షలు చెక్కును ఆయన అందజేశారు. విశ్వకర్మ యోజన ప?థకంలో శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కూటమి హామీ మేరకు పెన్షన్‌లు పెంచారని, డీఎస్సీ నోటిఫికేషన్, ల్యాండ్ టైటిలింగ్ రద్దు వంటివి చేశామన్నారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని విధాలుగాను ఆదుకుందని చెప్పారు. దీపావళి నుంచి ఉచితంగా మూడు గ్యాస్ బండలు కార్యక్రమం ప్రారంభించ డానికి సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, టీడీపీ నాయకులు ఆళ్ళ హరిబాబు, నాదెళ్ళ శ్రీరామ్, బొడ్డు రాజు, బొల్లిన శివనాగేంద్ర, మద్దిపాటి వీరరాఘవులు, కోడూరి కాశిగంగాధరరావు, సుంకవల్లి రమేష్, తాళ్ళూరి శ్రీనివాసరావు, కాంట్రిగ హరికృష్ణ బొడ్డు కేశవకుమార్ పాల్గొన్నారు. వివిధ శాఖల మం డల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**నిడదవోలులో ఇది మంచి ప్రభుత్వం**

**నిడదవోలు:** కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేద ప్రజల సంక్షేమా నికి అభివృద్ధికి కృషిచేసే ప్రభుత్వమని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రజలందరిచేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకొంటున్న ప్రభుత్వం అన్నారు. నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించిన ప్రభుత్వమన్నారు. త్వరలో దీపావళి నుంచి ఉచిత ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం ప్రారంభం అవుతుందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్‌ను ప్రజల ఆమోదంతో అంటిం చారు. కార్యక్రమంలో తిరుపతి సత్యనారాయణ, దొడ్డి రామారావు తదితర్లు పాల్గొన్నారు.

**తాళ్లపూడి:** మండలంలోని బల్లిపాడు గ్రామంలో ఇంటింటికీ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కూటమి నాయకులు మద్దుకూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న మంచి ప్రభు త్వం గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ పోస్టర్లను, కరపత్రా లను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దుగ్గిరాల జగదీష్, ఉప్పులూరి రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కొరవడిన పర్యవేక్షణ

**- అదనపు పని భారంతో సతమతం**
**- కొత్త మండలాల్లో ఇప్పటికీ లేని విద్యావనరుల కేంద్రాలు**
**- కార్యాలయాలు, సిబ్బంది లేక అవస్థలు**
**- ఏళ్లుగా పరిష్కారం కాని ఉపాధ్యాయుల సమస్యలు**

**చింతలమానేపల్లి, సెప్టెంబరు 26 రిపబ్లిక్ న్యూస్ :** జిల్లాలో ఏళ్లుగా పూర్తి స్థాయి మండల విద్యాశాఖ అధికారులు లేక విద్యా వ్యవస్థ పూర్తిగా కుంటుప డుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని మండలాలకు ఇన్‌చార్జ్ ఎంఈవోలను నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా వ్యాప్తంగా పాత ప్రతీ ఎంఆర్‌సీ పరిధిలో ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, ఒక ఆఫీస్ సబార్డినేట్ ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం జిల్లాలో ఎక్కడా కూడా పూర్తి స్థాయి సిబ్బంది లేరు. దీంతో ఉపాధ్యాయులకు సంబం? దించిన పనులన్నీ పెండింగ్‌లో ఉంటున్నాయి. కొంత మంది సిబ్బందిని సమగ్ర శిక్షా అభియాన్ నుండి ఔట్ సోర్సింగ్ పద్ధతిలో తీసుకున్నారు. పాత మండలాల్లో ఏ ఎంసీఆర్ పరిధిలో కూడా పూర్తి స్థాయిలో సిబ్బంది లేరు. దీంతో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈవోలకు ఎన్నో ఏళ్లు సవాళ్లు కానున్నాయి. ఏళ్లుగా సమస్యలు, కార్యాలయాలు, సరైన సిబ్బంది లేక విధుల నిర్వహణపై నూతన ఇన్‌చార్జ్ ఎంఈఓలు అయోమయంలో పడ్డారు.

**- పూర్తి స్థాయి అధికారులు లేక..**

జిల్లాలో ఏళ్లుగా మండల విద్యాశాఖకు రెగ్యులర్ ఎంఈవో లేకపో వడంతో పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. దీంతో క్రమేపీ ప్రభుత్వ పాఠశాలలంటే విద్యార్థుల్లో ఆసక్తి సన్నగిల్లింది. దీంతో విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఎంఈవోల కొరతను తీర్చేందుకు ఆయా మండలాల పరిధి లో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఇంచార్జ్ ఎంఈవోలుగా బాధ్యతలిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జిల్లాలో 15 మండలాల కు గానూ ప్రస్తుతం అన్ని మండలాలకు ఇన్‌చార్జ్ ఎంఈవోలను నియ మించింది. ఇది వరకు ఒక ఎంఈవోకు నాలుగు నుంచి ఐదు మండలాల బాధ్యతలు ఉండేవి. దీంతో పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తల నుంచి వచ్చిన సూచనల మేరకు ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ మండలానికి ఒక పూర్తి స్థాయి ఎంఈ వోలను నియమించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కొన్ని మండ లాల్లో నోడల్ విద్యాశాఖ అధికారులుగా పని చేస్తున్న వారికి ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా నియమించారు. ఎంఈవోలుగా నియమిం చిన విద్యాశాఖ ఇంకా పూర్తి స్థాయి పరిపాలన ఉత్తర్వులను మాత్రం ఇవ్వ లేదు. దీంతో మండలాల్లో విద్యావనరుల కేంద్రాలను ఏ విధంగా నిర్వ హించాలనే విషయంలో స్పష్టత లేకుండా పోయింది.







# సంక్షోభంలోనూ..... అభివృద్ధి చేసి చూపించాం...

## బాచేపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లి గ్రామంలో గురువారం మండల టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఇది మంచి ప్రభు త్వం కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ తమ ప్రభు త్వం నిజంగానే ఎంతో మంచి ప్రభుత్వ మని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం వంద రోజులలోపే ప్రజలు తమ పాలనపై ఎంతో సం తృప్తిగా ఉన్నారని తెలియ జేశారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబట్టుకునే విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఏమాత్రం వెనుకకు తగ్గకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చ ప్రయత్నం చేస్తున్నారన్నారు. అధికా రంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం తో పాటు, వృద్ధాప్య పెన్షన్ల పెంపు, పేదవాడి ఆకలి తీర్చేం దుకు అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో పాటు ఇటీవల వరద ముంపుకు గురైన విజ యవాడ నగరాన్ని తిరిగి కొద్ది రోజుల లోపే సాధారణ స్థితికి తీసుకుని వచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే అఖిలప్రియ ప్రశంసించారు. వైసీపీ నాయకులు పని పాట లేక ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడుతున్నారని ఈ 100 రోజుల్లో మేము ఏమి చేశామని మీరు అడుగుతున్నారు గాని ప్రజలు మిమ్మల్ని ఎందుకు ఓడించారని ఒక్కరోజైనా ఆలోచించరా అని ఎమ్మెల్యే అఖిలప్రియ సూటిగా ప్రశ్నించారు. ఈ వంద రోజులు పాలనలో మేమేమి చేసామనేది ప్రజలందరికీ తెలుసని... వైసిపి పార్టీ కేవలం 11 సీట్లకే ఎందుకు పరిమితమైందో దీన్నిబట్టి తెలుస్తున్నదని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో మాట ఇచ్చిన ప్రకారం 3000 పింఛన్ ను 4 వేలు చేశారని,అలాగే వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంచారని అలాగే అసలు మంచం పై నుండి దిగలేని డయాలసిస్ తదితర పేషెంట్లకు రూ .15 వేలు పింఛన్ ఇచ్చి ప్రజల గుండెలలో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు.

**బాచుపల్లి గ్రామ అభివృద్ధికి రూ..48 లక్షలు**

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లి గ్రామ అభివృద్ధికి 48 లక్షల రూపాయలు నిధులు కేటాయించినట్లు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు ఈ నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.

అలాగే బాచేపల్లి గ్రామంలో ముస్లింల సౌకర్యార్థం షాది ఖానా, స్మశానానికి ప్రహరీ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అఖిలప్రియ హామీ ఇచ్చారు.

**పేద గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం..**

అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ చిన్న పిల్లలకు అన్నప్రాసన చేపించారు అలాగే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం జరిపించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ..., గ్రామ అంగన్వాడి కార్యకర్తలు శివప్రియ...

మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, పంచాయతీరాజ్ ఏ.ఈ కమల్ సాహెబ్, రూరల్ ఎస్సై హరిప్రసాద్ , మండల విద్యాశాఖ అధికారి శోభా వివేకవతి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

**దీపావళి కానుకగా గ్యాస్ సిలిండర్లు...**

ప్రతి ఆడపరచుకు అక్కాచెల్లెళ్లకు దీపావళి కనుకగా మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వబోతున్నారని ఎమ్మెల్యే అఖిలప్రియ ప్రకటించారు. అలాగే చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీలను నెరవేరుస్తామని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే మనమంతా జీవితాంతం తెలుగుదేశం ప్రభుత్వం గెలిపించుకుంటే రాష్ట్రమంతా శష్యశ్యామలంగా ఉంటుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలు ఆళ్లగడ్డ వైసిపి నాయకులు వారి జోబులు ఎలా నిండాలని చూసుకున్నారు తప్ప ఆళ్లగడ్డ అభివృద్ధి మాత్రం శూన్యంగా వదిలేశారు నేను అలా కాదు కచ్చితంగా ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపిస్తాననీ హామీ ఇచ్చారు.

## జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలిసింగ్, ఎన్ఫోస్మెంట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరానివారనే లక్ష్యంగా విజిబుల్ పోలిసింగ్,ఎన్ఫోస్మెంట్ పనులు జరగాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ పరిదులలో 21-09-2024 నుండి 25-09-2024 వరకు పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మట్కా, జూదము, అక్రమ మద్యం,ఇసుక ,డ్రంకన్ అండ్ డ్రైవ్,రోడ్డు ప్రమాదాల నివారణకు మోటార్ విహికల్ ఆక్ట్ ను కట్టుదిట్టంగా అమలు చెయ్యడం మొదలగు వాటిని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా జిల్లాలో నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ పరిధిలలో గల అదికారులు వారి సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా మొత్తం 92 కేసులు నమోదు చేసి 64 వాహనాలు సీజ్ చెయ్యడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా 417 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది. మరియు జిల్లాలో బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న 240 మందిపై కేసులు నమోదు చేసి 21,280 జరిమానా విధించడం జరిగింది. జిల్లాలో మోటార్ వెహికల్ చట్టం అమలుచేస్తు 2332 కేసులు నమోదు చేసి 10,77,093/- రూపాయలను జరిమాన విదించడం జరిగింది. నంద్యాల జిల్లా డోన్ సబ్ డివిజన్ పరిదిలో కోడి పందాలు ఆడుచున్న 07 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4500/- రూపాయలు,04 మోటార్ సైకల్లు,02 పందెం కోళ్ళు,06 కోడి పందాలకు ఉపయోగించే కత్తులు స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో పేకాట ఆడుచున్న వారిపై దాడి చేసి 06 కేసులు నమోదు చేసి 48 మందిని అరెస్ట్ చేసి 1,21,680/- రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పనులలో భాగంగా జిల్లా పోలీసు అదికారులు నాటు సారా స్థావరాలపై మరియు విక్రయదారులపై దాడి చేసి 33 కేసులు నమోదు చెయ్యడంతోపాటు 481 (180ఎంఎల్) బాటిల్లను (సుమారు 25.2 లీటర్లు),165 లీటర్ల నాటు సారాయిని,స్వాదినం చేసుకోవడంతో పాటు 37 మందిని అరెస్ట్ చెయ్యడం జరిగింది.



## నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా



ఈ సందర్భంగా అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరిశీలించారు.

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమక్షంలో వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేత మందులను పంపిణీ చేశారు

అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఎంతో కీలకమైన ఆరోగ్య సేవలను అందించేందుకు ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించడంతోపాటు, పడకండ్ల గ్రామానికి కూడా అర్బన్ హెల్త్ సెంటర్ ను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు

పడకండ్ల గ్రామంలో ప్రస్తుతానికి బాడుగ ఇంట్లో అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని, త్వరలో స్థలం కేటాయించి 1.20 కోట్లతో సొంత భవనం నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ హామీ ఇచ్చారు.

ఇటీవల ఆళ్లగడ్డ పట్టణంలో ప్రబలిన అతిసార వ్యాధి నివారణకు సత్వర చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం అతిసార వ్యాధి పూర్తిగా నిర్మూలన జరిగిందని తెలిపారు

ఇందుకు సహకరించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, సిబ్బందికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీదుగా పడకండ్ల గ్రామంలో అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

త్వరలో మరిన్ని గ్రామాలలో కూడా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి వెంకట రమణ, వంగాల దస్తగిరి రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాంగోపాల్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ విద్యాసంస్థల్లో ట్రాఫిక్ అవగాహన సదస్సు

### ట్రాఫిక్ ని బంధనను ఉల్లంఘిస్తే ఎవరి మాటా వినను -సీఐ మల్లికార్జున గుప్తాలి

**నంద్యాల క్రైమ్ సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):**

పట్టణంలోని నేషనల్ విద్యాసంస్థల్లో నిర్వహించిన అవగాహన సదస్సుకు నేషనల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సుకు ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా హాజరయారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ప్రతి విద్యార్థిని విద్యార్థికి డ్రైవింగ్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆయన తెలిపారు టూ వీలర్ వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరిస్తూ బైక్ డ్రైవ్ చేసేటప్పుడు వాహనాలకు ఆర్సి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలి డ్రైవ్ చేసే సమయంలో హెల్మెట్ ధరించాలని అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు త్రిబుల్ రైడ్,రాష్ డ్రైవ్,బైకుల సైలెన్సర్లు తొలగించి విచిత్ర శబ్దాలు చేస్తూ వాహనాలు నడపడం 18 సంవత్సరాలు నిండకముందే పిల్లలకు వాహనాలు ఇవ్వడం సెల్ఫోన్ డ్రైవింగ్ రాంగ్ రూట్ లో వాహనాలు నడపడం మద్యం సేవించి డ్రైవ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని అలాంటి సాహసాలు చేస్తే తప్పనిసరిగా బైక్ యజమాని పై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తారని ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా హెచ్చరించారు జరిమానా తో పాటు బైక్ యజమానులుగా మీ తల్లి,తండ్రి,మీరుగానీ,ఎవరైనా ఉన్నా వారిని జైలుకు పంపించాల్సి వస్తుందని తెలిపారు ప్రతి విద్యార్థిని విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ తప్పు చేసిన వారి పై కేసులు నమోదు చేసి జైలుకు పంపించాల్సి వస్తుంది ఒక్కరోజు అనగా 24 గంటలు జైల్లో ఉంటే ఉద్యోగులైన విద్యార్థులైన వారి లైఫ్ పాడు చేసుకున్న వారు అవుతారని ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా హెచ్చరించారు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే తాను నెల తర్వాత మరలా ఒక అవగాహన సదస్సు నిర్వహించి ఎంతమంది లైసెన్సులకు అప్లికేషన్ చేసుకున్నారో విచారణ చేసుకుంటానని ఆయన అన్నారు అనంతరం నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్.ఇంతియాజ్ అహ్మద్ వారి ఆధ్వర్యంలో నేషనల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా ను ఘనంగా సన్మానిస్తూ ఇలాంటి మంచి అవగాహన సదస్సులను నిర్వహించినందుకు ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తకు కళాశాల యాజమాన్యం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మా కళాశాల మధ్యాహ్నం భోజన విరామ సమయం 12 గంటలకు కళాశాల ఆవరణంలోకి బయటి వ్యక్తులు యువకులు బైక్లను అతివేగంగా నడుపుతు భారీ శబ్దాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు దీనిపై నంద్యాల ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా దృష్టి పెట్టాలని నేషనల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కోరారు ఈ కార్యక్రమంలో నేషనల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



## మొక్కలు నాటిన వృక్షయజ్ఞం కమిటీ సభ్యులు



ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ భారతి విద్యా మందిరం బ్రాంచ్ పాఠశాలలో గురువారం వృక్ష యజ్ఞం సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. వృక్షయజ్ఞం సొసైటీ వ్యవస్థాపకురాలు లావణ్య , అపుస్మ సంఘం అధ్యక్షుడు, వృక్షయజ్ఞం సొసైటీ ప్రధాన కార్యదర్శి అమీర్ భాష ఆధ్వర్యంలో సంఘం సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సొసైటీ ఫౌండర్ లావణ్య మాట్లాడుతూ వృక్షయజ్ఞం సంస్థను స్థాపించి గత నాలుగు సంవత్సరాలుగా విరివిగా కార్యక్రమాలు చేపట్టి పలుచోట్ల చెట్లను నాటడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలాగే మొక్కలను దానం చేయడం కూడా ఎంతో పుణ్యప్రదమన్నారు. ఆళ్లగడ్డలో తమ సంస్థ చేపట్టిన కార్యక్రమానికి సహకారం అందిస్తున్న సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అమీర్ భాష మాట్లాడుతూ పచ్చని చెట్లు .. ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వృక్ష యజ్ఞం సేవా సంస్థ కోశాధికారి హరిప్రియ, శ్రీ భారతి విద్యా మందిరం ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయ సిబ్బంది, సంఘ సభ్యులు వెంకటేశ్వరమ్మ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు రాక ఆకలితోనే కర్నూలు నగరాన్ని శుభ్రం చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల ఆకలి బాధలు తీర్చాలని,సిఐటియు నగర ప్రధాన కార్యదర్శివిజయ రామాంజనేయులు ధర్నా




**కర్నూల్ సెప్టెంబర్ 26 ( రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల 9నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు సిఐటియు నగర నాయకులు డి,కుమార్ అధ్యక్షతన ధర్నా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి మారెళ్ళ విజయ రామాంజనేయులు, సిఐటియు పాల్గొని మాట్లాడుతూ కర్నూలు నగర పరిధిలో పనిచేసే క్లాప్ డ్రైవర్లకు 9 నెలలుగా పెండింగ్లో జీతాలు ఉండటం వలన కార్మికుల కుటుంబాల గడవగా చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు, కర్నూలు నగరంలో ఉండే 52 వార్డులు చెత్త లేని నగరంగా పరిశుభ్రంగా ఉన్నాయంటే క్లాప్ డ్రైవర్ల కష్ట ఫలితమేనని గుర్తు చేశారు,కమీషనర్ కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఎంత ముఖ్యమో ఆ పని చేసిన కార్మికుల జీతాలు ఇప్పించడం కూడా అంతే ముఖ్యమని గుర్తించాలని వారు గుర్తు చేశారు, వైసిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో ఆటోలకు డ్రైవర్లను రిక్రూట్మెంట్ చేసుకుని అగ్రిమెంట్ ప్రకారం రూ :-18500 జీతం ఈఎస్ఐ, పిఎఫ్, కార్మిక చట్టాల అమలు చేస్తామని చెప్పి బినామీ ఏజెన్సీ లతో కార్మికుల కడుపు కొట్టారని విమర్శించారు, గతంలో కార్మికుల పోరాటం వలన కమిషనర్ జోక్యం చేసుకొని కొంత పెండింగ్ జీతాలు ఇచ్చి ఇప్పటినుండి జీతాల బాధ్యత నాదేనని మేయర్ సమక్షంలో ఒప్పుకుని పని చేయించుకుని కార్మికులను మోసం చేశారని తెలిపారు,9 నెలలు పూర్తయిన జీతాలు ఇవ్వకుండా కార్మికులను భయపెడుతూ పని చేయించుకుంటున్నారు తప్ప ఆ కార్మిక కుటుంబాలకు పోషణ ఎలా జరుగుతుందని మాత్రం ఆలోచన చేయడం లేదని బాధ వ్యక్తం చేశారు, స్టాండింగ్ కమిటీని లో క్లాప్ డ్రైవర్ల 4నెలల పెండింగ్ జీతాలు మంజూరు చేసిన రోజులు గడుస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వలేదని బాధ వ్యక్తం చేశారు,అగ్రిమెంట్ ప్రకారం 24 వేల రూపాయల జీతాన్ని ఇస్తామని, ఈఎస్ఐ,పిఎఫ్, పని భద్రత కల్పిస్తామని అన్నారు గానీ పేపర్లకు మాత్రమే పరిమితమైందని గుర్తు చేశారు, మున్సిపల్ అధికారులు ప్రజలు కార్మికుల పక్షాన నిలవాలని విజ్ఞప్తి చేశారు,లేని పక్షాన కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు పోరాటం చేస్తుందని హెచ్చరించారు, ధర్నా కార్యక్రమం ముగిసిన తరువాత మున్సిపల్ కమీషనర్ గకలిసి వినతి పత్రం ఇవ్వడంతో కమిషనర్ అతి త్వరలో క్లాప్ డ్రైవర్ల జీతాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా ముగిసింది.ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు వెలుగోడు విద్యార్థిని ఎంపిక.



**వెలుగోడు సెప్టెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్.** 34 వ జాతీయస్థాయి సబ్ జూనియర్ ఖో-ఖో పోటీలకు వెలుగోడు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని తెలుగు శిరీష ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ హెగ్డే తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి అక్టోబర్ నెల 2వ తేదీ వరకు జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగే 34వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలికల ఖో-ఖో పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. తెలుగు శిరీషనీ ఆమెకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సురేష్ నాయుడును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవిశంకర్, సయ్యద్ మొయినుద్దీన్, శేషశైన శర్మ, నరసింహులు, రామకృష్ణ, ఎంఎండి ఫైజుల్లా, ఎస్ అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు



**జైపూర్, సెప్టెంబరు 26 రిపబ్లిక్ న్యూస:** మండల కేంద్రంలోని రైతు వేది కలో ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మంచినీటి సహాయకుల శిక్ష ణ తరగతులు కొనసాగుతున్నాయి. గురువారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం గ్రామపంచాయతీల్లో తాగునీటి సరఫ రాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. మండల పంచాయతీ అధికారి బాపు రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విద్యాసాగర్రావు, ట్రైనర్లు, మల్టీ పర్పస్ వర్కర్లు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛతాహి సేవలో పాల్గొని శ్రమదానం చేస చెత్తా,చెదారం తొలగించారు.

## ఉపాధి హామీ నిర్దేశిత పనులను పూర్తి చేయండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 26, రిపబ్లిక్ న్యూస్ ::** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన లేబర్ బడ్జెట్, వంద రోజుల పనిదినాల కల్పన, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, సంస్థాగత ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులు, ఫారం పాండ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, పశుసంపద షెడ్లు, ట్రెంచ్ పనుల ప్రగతి లక్ష్యాలపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో 55 ఫారం పాండ్ల త్రవ్వకానికి గాను 42 పూర్తి చేశారని పెండింగ్ లో ఉన్న కొత్తపల్లి, బనగానపల్లి, ఉయ్యాలవాడ, మిడుతూరు మండలాల్లో మిగిలివున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. 427 పశుసంపద షెడ్లకు కేటాయించిన లక్ష్యానికి గాను 32 షెడ్లు పూర్తి చేశారని పాములపాడు, బనగానపల్లి, గడివేముల మండలాల్లో పెండింగ్ లో ఉన్న పశు సంపద షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేబర్ బడ్జెట్ మొబలైజేషన్ లో కొత్తపల్లి, ప్యాపిలి, డోన్, రుద్రవరం, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, ఔక్, కోవెలకుంట్ల, గోస్పాడు, మిడుతూరు తదితర మండలాలు లక్ష్యసాధనలో వెనుకబడి వున్నాయని నిర్దేశిత గడువులోగా ప్రగతి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్లాంటేషన్ కు సంబంధించి వెలుగోడు, ప్యాపిలి, డోన్, బేతంచర్ల, సంజామల కొలిమిగుండ్ల, సిరివెళ్ల మండలాల్లో లక్ష్యాన్ని చేరుకోలేదని ఈ వారంలోగా ఈ వారంలో ప్రగతి సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి ఎపీడీలు ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తూ పనుల వేగవంతానికి కృషి చేయాలన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై డ్రైవర్లు అవగాహన కలిగిఉండలి: బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ తిరుపాలు




**నందికొట్కూరు , సెప్టెంబర్26, (రిపబ్లిక్ న్యూస్) :** వాహనాలు నడిపే డ్రైవరలందరు రోడ్డు భద్రత నియమలపై అవగాహన కలిగి ఉండాలని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ తిరుపాలు పేర్కొన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ ఐ తిరుపాలు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలు, ప్రమాదాల నివరణపై డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు ఆర్టిఓ ఏ ఎస్ ఎన్ రెడ్డి, నేషనల్ హైవే ఇంజనీరు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాల్లో అధికాలోడుతో వెళ్లకూడదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి డ్రైవరు కూడా వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదన్నారు. ప్రమాదాలు ఎప్పుడైనా జరగవచ్చని అజాగ్రత్తగా ఎవరు ఉండకూడదని సూచించారు. అంతేకాకుండా రోడ్లపై వేసిన సైన్ బోర్డులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగివుండలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 34 మంది ఎంపీడీవోల బదిలీ

**చిత్తూరు రూరల్, సెప్టెంబరు 26:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 34మంది ఎంపీడీవోలను బదిలీ చేస్తూ జడ్పీ సీఈవో గ్లోరియా ఉత్తర్వులు జారీ చేశారు. రామచంద్రాపురం ఎంపీడీవోగా ఇందిరమ్మ, ఎర్రావారిపాళ్యానికి అరుణ, ఐరాలకు ధనలక్ష్మ, గుడిపాల కు శివరాజు, కురబలకోటకు గంగయ్య, మదనపల్లెకు తాజ్ మస్రూర్, చిత్తూరుకు కె.శ్రీనివాసులు, పిచ్చాటూరుకు మహ్మద్‌రఫీ, కలకడకు అబ్దుల్ రహీం, కార్వేటినగరానికి చంద్రమౌళి, వడమాలపేటకు శేషగిరిరావు, కలికిరికి భానుమూర్తి రావు, తొట్టంబేడుకు సురేంద్రనాథ్, గంగవరానికి సురేషబాబు, కేవీపల్లికి సుధాకర్, పెద్దపంజాణికి కేఎన్ బాలాజి, సోమలకు అబ్దుల్ కలామ్ ఆజాద్, వెదురుకుప్పానికి అమరనాథ్, పూతలపట్టుకు నాగరాజు, ములకలచెరువుకు హరి నారాయణ, రామసముద్రం ఎంపీడీవోగా భానుప్రసాద్ బదిలీ అయ్యారు.నిమ్మనపల్లె ఎంపీడీవోగా పరమేశ్వరరెడ్డి, రొంపిచెర్లకు మధుసూదనరెడ్డి, శాంతిపురానికి ప్రేమ్‌రాజ్‌కుమార్, గుడుపల్లికి లీలా మాధవి, తిరుపతి రూరల్‌కు రామచంద్ర, రేణిగుంటకు రమేషబాబు, చిన్నగొట్టిగల్లుకు గిడ్డయ్య, తంబళ్ళపల్లికి ఉపేంద్రరెడ్డి, పీలేరుకు శివశంకర్, పీటీఎం ఎంపీడీవోగా విష్ణు చిరంజీవి బదిలీ అయ్యారు. నాగలాపురం ఎంపీడీవోగా బాలాజీ నాయక్, ఏర్పేడుకు సౌభాగ్యం, రామకుప్పం ఎంపీడీవోగా లక్ష్మీకాంత్‌లను బదిలీ చేశారు. మిగిలిన 31మండలాల విషయానికి వస్తే 17 మండలాల్లో ఏవోలు, ఈవోఆర్డీలు ఇన్‌చార్జి ఎంపీడీవోలుగా వ్యవహరిస్తున్నారు. 14 మండలాల్లో ఎంపీడీవోలకు అక్కడ ఐదేళ్ల సర్వీసు పూర్తి కాకపోవడంతో వారంతా అక్కడే ఉన్నారు.




# పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలన

**ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తాం**
**అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం**
**టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్**



**నంద్యాల సెప్టెంబర్ 26 ( రిపబ్లిక్ న్యూస్):** పేదల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. గురువారం నాడు స్థానిక నందమూరి నగర్ నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలను, స్టిక్కర్లను ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు.

అనంతరం నిర్వహించిన బహిరంగ సభల్లో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ, 100 రోజులు పూర్తిచేసుకున్న ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలో 64 లక్షలు మంది సామాజికి పింఛన్ దారులకు 3 వేల రూపాయలు నుంచి 4 వేల రూపాయలకు పెన్షన్ పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి 7 వేలు రూపాయలు అందించామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో 16 వేల 700 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని ప్రకటించారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నట్లు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. అలాగే స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీల అభివృద్ధికి ఊపిరి పోశారన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని ఫయాజ్ గుర్తుచేశారు. విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 74 ఏళ్ల వయస్సు లో 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, వరద ప్రభావం తగ్గేవరకు ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడపడానికి గొప్ప విజన్ నాయకుడు, పరిపాలన దక్షతకలిగి దూరదృష్టి ఉన్న నాయకుడు మనకు ముఖ్యమంత్రి గా ఉన్నందున అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకు దూసుకెళుతుందన్నారు . అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1 నుండి అర్హత కలిగిన పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేసేలా గ్రామ సభలు నిర్వహించి పెన్షన్ లబ్దిదారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.



ఈ కార్యక్రమంలో 37 వ వార్డు టిడిపి ఇంచార్జ్

మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి , మామిడి నాగరాజు కుమార్ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , కౌన్సిలర్ నాగార్జున , తాటికొండ బుగ్గ రాముడు , ఉమాకాంతయ్య , లక్ష్మీనారాయణ , షేక్ షబ్బీర్ భాష , షేక్ ఖలీల్ భాషా , చంద్రశేఖర్ , దుర్గాప్రసాద్ , మరాఠీ సూరి , ప్రతాప్ రెడ్డి , శరత్ , అడ్వకేట్ బాబురావు , తాటికొండ మహేష్ , వెంకటస్వామి ,ఇమామ్ హుస్సేన్ , వడ్డే నాగేంద్ర , సత్యరాజు , రమేష్ రెడ్డి , దిలీప్ కుమార్ (ఢిల్లీ) , సౌభాగ్య , సుజాత , రాజేశ్వరి , మాధవి మరియు మున్సిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## నెలలు గడుస్తున్న పట్టించుకోని యంత్రాంగం.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 26, రిపబ్లిక్ న్యూస్ :**

నంద్యాల పురపాలక సంఘం కార్యాలయంలో సిబ్బంది లేక పట్టణంలో గృహాలు నిర్మించుకోవాలనుకునే యజమానులు, పన్నులు వేయించుకోవాలనుకునే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ ప్రజలకి భవన నిర్మాణాల అనుమతులు పురపాలక సంఘం ఇస్తేనే బ్యాంకులలో రుణాలు లభిస్తాయి. గత రెండు నెలల క్రితం పురపాలక సంఘం లో జరిగిన అవినీతి ఆరోపణలపై రెవెన్యూ కార్యాలయం అధికారులు, సిబ్బందిపై పోలీసు కేసులు నమోదయి సస్పెండ్ అవడం జరిగింది. ఇక్కడే అసలు విషయం మొదలైంది. అవినీతికి పాల్పడిన సిబ్బంది సస్పెండ్ అవడంతో పట్టణ ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి. పట్టణంలో సుమారుగా 45 సచివాలయాలు ఉండగా అందులో నూతనంగా

## సిబ్బంది లేక ఇబ్బందులు.

పురపాలికలో కలిసిన ఊడుమాల్పురం, వెంకటేశ్వరపురం, రైతు నగరం, పొన్నాపురం, ఎన్జీవోస్ కాలనీ, ఎస్ బి ఐ కాలనీ తదితర సచివాలయాల పరిధిలో ఇంటి పన్నుల మార్పు, భవన నిర్మాణా అనుమతుల కొరకు ఖాళీ స్థలాలకు పన్నులు, తదితరాలకు రోజుకు 5, 10 చొప్పున, తక్కిన సచివాలయాల పరిధిలో రోజుకు ఒకటి రెండు చొప్పున దరఖాస్తులు వస్తూ ఉంటాయి. ఈ లెక్కన పురపాలక సంఘం రెవెన్యూ కార్యాలయానికి రోజుకు సుమారు 50 నుంచి 100 దరఖాస్తుల చొప్పున నెలకు సుమారు 2000 దరఖాస్తులు వస్తూ ఉంటాయని, వీటన్నిటిని పరిష్కరించి ప్రజల కష్టాలు తీర్చాల్సిన అధికారులు మౌనంగా ఉండటంలో ఆంతర్యమేమిటో అవగతం చేసుకోలేక సతమతమవుతున్న పట్టణ ప్రజలు. గత రెండు నెలల నుంచి పట్టణ పురపాలక సంఘంలో రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్థాయి సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పన్నులు పేరు మార్పు తదితరాల సేవలు అందక పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**సచివాలయాల సిబ్బందికి తప్పని తిప్పలు.**


పురపాలక సంఘంలో రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తులు స్వీకరించాలో స్వీకరించకూడదు తెలియక ఒకవేళ స్వీకరిస్తే అధికారులు వచ్చి మంజూరు చేయడం లేదా తిరస్కరించడం చేసేలోగా దరఖాస్తు కాలపరిమితి ముగిస్తే దరఖాస్తులు బియాండ్ సెల్ కి వెళ్తే సంబంధిత సచివాలయ సిబ్బంది ఉన్నతాధికారులకు సంజాయిషీలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. అందుకు సచివాలయ సిబ్బంది పట్టణ ప్రజలకు నయానా భయానా నచ్చచెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. నియమ నిబంధనల గురించి ప్రశ్నించే ప్రజలకు పురపాలక శాఖ కమిషనర్ ను సంప్రదించాలని పురపాలక సంఘం కార్యాలయం చుట్టూ తిప్పుతున్నట్లు సమాచారం.




**జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రజల కష్టాలు తీర్చాలి.**

పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది ఇక్కడి నుంచి బదిలీలపై వెళ్తున్నారే తప్ప నంద్యాల పురపాలక సంఘం కార్యాలయానికి ఏ ఒక్క అధికారి ఇక్కడికి రావడానికి సుముఖత చూపడం లేదని సమాచారం. కనుక జిల్లా ఉన్నతాధికారులు పురపాలక సంఘం కార్యాలయం అధికారులు సిబ్బంది వివరాలు సేకరించి ఖాళీలను వెంటనే పూరించేలాగా చర్యలు తీసుకొని ప్రజల కష్టాలు తీరుస్తారని ఆశిస్తున్నారు.

# నంద్యాల సబ్ డివిజన్ కు సంబంధించి నేర సమీక్షా సమావేశం



## -జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 26 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో నంద్యాల సబ్ డివిజన్ కు సంబంధించి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ కొరకు తీసుకోవలసిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో నిర్వహించవలసిన అంశాలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన బాలురు, బాలికలు యొక్క విషయాలలో త్వరితగతిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి యొక్క ఆచూకీ తెలుసుకొని వారి యొక్క తల్లిదండ్రులకు అప్పగించాలని, బాధితులతో మాట్లాడేటప్పుడు మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు ప్రతి ఒక్క అధికారి బాధ్యతతో ఉద్యోగ నిర్వహణ చేయాలని, రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలు అనగా హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, క్యాట్ ఐస్, రోడ్డు బోర్డర్ లైన్స మొదలగు వాటిని ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా ముద్దాయిలకు శిక్షలు పడేలా చర్యలుండాలి కేసులు వీగిపోకుండా చర్యలు తీసుకోవాలి. నిందితులకు శిక్ష%ో%బాధితులకు న్యాయం జరగాలంటే, నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు దిశానిర్ధేశం చేశారు. గ్రామ ప్రాంతాలలో చిన్న సమస్యలు సైతం తలెత్తకుండా అప్రమత్తంగా పని చేయాలని ఆదేశించారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి. విజిబుల్ పోలీసింగ్ పెంచాలి. బీట్స్ రీ ఆర్గనైజ్ చేసి పట్టణ మారుమూల ప్రాంతాలకు బీట్స్ తిరిగేలా చర్యలు తీసుకోవాలి. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా పెంచండి. రౌడీ షీటర్ లు సత్ప్రవర్తనతో మెలగాలని అవగహన కార్యక్రమము నిర్వహించాలి. జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం హెూదాలు మరచి అందరం కలిసి సమిష్టిగా పని చెయ్యాలని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సామాన్య ప్రజల సమస్యలు, బాధలను సులువుగా తీసుకోవద్దు. ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోవాలి. పీజీఆర్ యస్ పిటీషన్ లపై ప్రాపర్ గా నిర్దేశిత గడువులోగా చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకున్నవి జిల్లా కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ఎన్ఫోర్స్‌మెంట్ పై ప్రత్యక దృష్టి ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, నాటు సారాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. నంద్యాల సబ్ డివిజన్ కు సంబంధించి నేరాలు జరిగే ప్రవేశాలను గుర్తించి సదరు ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తద్వారా నేర నియంతరణ జరుగుతుందని, నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. రానున్న పండుగలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు చర్యలు తీసుకోవాలని, సబ్ డివిజన్ పరిధిలో జరిగే సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యాక్రమంలో నంద్యాల డిఎస్పీ యుగంధర్ బాబు, ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, విజయభాస్కర్, ఆదినారాయణ, ప్రియతంరెడ్డి, నంద్యాల సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణ, నేర నియంత్రణే లక్ష్యంగా అవగాహన

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణక, రాత్రి వేళలో జరిగే నేరాల నియంత్రణ కు సంబంధించి గురువారం పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటోలలో పరిమితికి నుంచి ప్రయాణికులను రవాణా చేయరాదని, ఓవర్ లోడ్ తో ప్రయాణం చేయరాదని, డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులను ఎక్కించరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలు మీ వెంట ఉంచుకోవాలని, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం వారి ఆటోలకు సీరియల్ నంబర్లను ఇవ్వడం జరిగింది. తద్వారా ఏదైనా నేరం జరిగినప్పుడు నేరస్తులను గుర్తించి బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు వీలుగా పాణ్యం పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాణ్యం ఇన్స్పెక్టర్తో పాటు ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com